## 7న దేవరుప్పులలో మంత్రి పర్యటన..

దేవరుప్పుల, అక్టోబర్ 4 : మండలంలోని పలు గ్రామాల్లో ఈ నెల 7న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మిన్ భగీరథ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యటించనున్నట్టు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తీగల దయాకర్ తెలిపారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యటన ఉంటుందని తెలిపారు. ఉదయం కోలుకొండలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవన ప్రారంభం ఉంటుందన్నారు. అనంతరం పడమటి తండా (డీ)లో తండా బాట, ధర్మాపురంలో నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభం, దేవరుప్పుల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల మహిళా సమాఖ్య భవనం ప్రారంభం, సింగరాజుపల్లిలో గ్రామపంచాయతీ బవన ప్రారంభం, అక్కడే మహిళా సంఘాలకు రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని దయాకర్ తెలిపారు. అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తండా బాటను విజయవంతం చేద్దాం

దేవరుప్పుల, అక్టోబర్ 4 : పంచాయత్‌రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం పడమటి తండాకు వస్తున్న నేపథ్యంలో బుధవారం ప్రజాప్రతినిధులు సమాయత్త సమావేశం నిర్వహించారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు హాజరైన ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తీగల దయాకర్ విచ్చేసి మంత్రి పర్యటన సందర్భంగా తండా వాసులు మంత్రిని నేరుగా కలిసి మాట్లాడే అవకాశం చిక్కుతుందన్నారు. ప్రజలంతా హాజరై మంత్రితో తమ సమస్యలు విన్నవించుకునే సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా, తండాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండలాధికార ప్రతినిధి హనుమంతు, గ్రామ ఇన్‌చార్జి చింత సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు జాటోత్ మోర్‌సింగ్, స్థానిక సర్పంచ్ కంస్యా, నాయకులు అమర్‌సింగ్, లింగానాయక్, నర్సింహ, సోమన్న, సోమ్లానాయక్, కిషన్, బిచ్యా, జడియా, వెంకట్, పన్యానాయక్, శ్రీను, సోసల్ మీడియా ఇన్‌చార్జి యాకన్న ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ వోసీ అందజేత

నర్మెట, అక్టోబర్ 4 : మండలంలోని వెల్దండ గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన పుట్ట అంజయ్య కాలు శస్త్ర చికిత్స కోసం సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా. రూ లక్ష యాభై వేల ఎల్‌వోసీని బీఆర్‌ఎస్ నాయకుడు కిరణ్‌కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ముదిరాజ్, ఉదయ్‌కుమార్‌గౌడ్, మెడి చెల్మిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నర్మెట, అక్టోబర్ 4 : మండలంలోని మచ్చుపహాడ్ గ్రామానికి చెందిన పుప్పాల ఈశ్వరమ్మ(60) ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు ఉప సర్పంచ్ కొంపెల్లి రాజు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు, మండల సంయుక్త కార్యదర్శి రాజశేఖర్, ఎస్‌ఎంసీ చైర్మన్ రాజు, యూత్ అధ్యక్షుడు రాజు, నాయకులు కనకస్వామి, దేవరాజు, రాజ్‌కుమార్, నగేశ్, నాగపురి రాజు, కుమారస్వామి పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలవాలి

జనగామ రూరల్, అక్టోబర్ 4 : విద్యార్థులు ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకుని ఉన్నత స్థానంలో నిలవాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ తెలిపారు. బుధవారం మండలంలోని పెంబర్తిలోని మహాత్మాజ్యోతి బా పూలే కళాశాలను సందర్శించారు. కళాశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలు శుభ్రంగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. ఓటు విలువపై డిగ్రీ విద్యార్థుల స్కిట్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో విద్యార్థులను అభినందించారు. బీసీ కార్పొరేషన్ అధికారి రవీందర్, డిగ్రీ, జూనియర్ కళశాలల ప్రిన్సిపాల్స్ చారి, అనిత, ఏటీపీలు మమత, అనుషా, అధ్యాపకులు స్వప్న, రజిత, సౌజన్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తరిగొప్పుల, అక్టోబర్ 4 : మండలంలోని పోతారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బబ్బురు రమేశ్ గౌడ్ ఇటీవల మృతి చెందారు. దశదిన కర్మకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులకు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎండబట్ల అంజమ్మ వెంకటేశ్వర్లు, మండల బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి వంగ బీమయ్య గౌడ్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు, రైతు కో ఆర్డినేటర్ ఎండబట్ల కుమారస్వామి, యూత్ అధ్యక్షుడు మాల్యాల సుధీర్, నాయకులు అంకం రాజారాం, చంద్రమౌళి, మహేశ్, కనుకయ్య, రాజు, మాదగిరి, జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## దేవరుప్పులలో యాదవ భవనానికి భూమి పూజ

దేవరుప్పుల, అక్టోబర్ 4: దేవరుప్పులలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన ఎస్డీఎఫ్ నిధుల నుంచి మంజూరు చేసిన రూ. 15 లక్షలతో దేవరుప్పుల, కొత్తవాడల్లో యాదవ కమ్యూనిటీ హాళ్లకు బుధవారం భూమి పూజ చేశారు. కొత్తవాడలో రూ. 10 లక్షల వ్యయంతో యాదవ భవనం, దాని కాంపౌండ్ వాల్‌కు మంజూరు కాగా సంఘ నాయకులు భూమిపూజ చేశారు. ఇక దేవరుప్పులలో రూ. 5 లక్షలతో యాదవ భవనం మంజూరు కాగా, యాదవ కుల పెద్దలు పనులను ప్రారంభిస్తూ భూమి పూజ చేశారు. ఎంపీటీసీ తోటకూరి రేణుక, ఉపసర్పంచ్ కిష్టయ్య, యాదవ కుల పెద్దలు భయ్యాలు, సత్తయ్య, నర్సయ్య, దూడయ్య, నీలారపు వెంకటయ్య, మహంకాళి, గంగరాజు, కుమార్, ఎల్లయ్య, సోమనర్సయ్య, చరణ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్, ప్రధాన కార్యదర్శి రవి తదితరులు ఉన్నారు.

# పల్లెల్లో పచ్చదనమే సీఎం కేసీఆర్ ధ్యేయం

- రాష్ట్రంలో రైతులకు ఎవసం పండుగ
- కల్యాణలక్ష్మి దేశంలో ఎక్కడా లేదు
- విపక్షాలు మోసం చేయాలని చూస్తున్నయ్
- అప్రమత్తమైన.. బీఆర్‌ఎస్‌ను ఆదరించాలి
- కడియం శ్రీహరి



వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కడియం శ్రీహరి

లింగాలఘనపురం, అక్టోబర్ 4 : పల్లెలు పచ్చదనంతో నిండాలనే ధ్యేయంతోనే సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు వివిధ పథకాలను అందిస్తుండడంతో రైతులు తెలంగాణలో వ్యవసాయం పండుగలా చేసుకుంటున్నారని స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని చీటూరు, కిష్టగూడెం, కుందారం, లింగాలఘనపురం, బండ్లగూడెం, నాగారంలో బుధవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో కడియం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్టు పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఈ పథకాల్లో ఏ ఒక్కటీ అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల వేళ విపక్షాలు మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తున్నాయన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి బీఆర్‌ఎస్‌కే ఓటు వేసి మరోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి లింగాలఘనపురం, రఘునాథపెల్లి ఎస్సైలు ప్రవీణ్, రఘుపతి తమ సిబ్బందితో శాంతి బద్రతలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి , మాజీ జడ్పీటీసీలు గంగసాని రంజిత్‌రెడ్డి, పోకల శంకరయ్య, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ఉపేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షకార్యదర్శులు శ్రీనివాస్‌గౌడ్, మల్లేశం, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు దుంబాల భాస్కర్‌రెడ్డి, ఏదునూరి వీరన్న, విండో చైర్మన్లు శ్రీశైలం, ఉపేందర్, నాయకులు గణపతి, కృష్ణారెడ్డి, కవిత వెంకటేశ్, రాజు, భవానీ రాంబాబు, రాంచందర్, కరుణాకర్, విజయకుమారస్వామి, స్రవంతి , శ్రీనివాస్, చంద్రయ్య, మధు, లింగారెడ్డి, వెంకటరెడ్డి, బీ జంపయ్య, బీ అశోక్ , ఆర్ ఆంజనేయులు, కే శ్రీపాల్ రెడ్డి, ఎం వీరస్వామి, గుర్రం బాలరాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, విజయభాస్కర్, గంగాధర్, విష్ణు, ఆబిద్ ఉన్నారు.

### స్టేషన్‌లో బీఆర్‌ఎస్‌కు ఎదురులేదు..

లింగాలఘనపురం: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌కు ఎదురే లేదని ప్రతిష్టంగా ఉందని స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సమావేశాల్లో చీటూరులో 50 మంది, లింగాలఘనపురంలో 60 మంది వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేశారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి కడియం ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, నాయకులు చిట్ల ఉపేందర్‌రెడ్డి, ఐల రమేశ్, ఎర్ర సోమలక్ష్మి కుమార్, కుమారస్వామి, భిక్షపతి, వీరస్వామి, గట్టయ్య, సోమయ్య, శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య, అజయ్, సాయి, వీరస్వామి, ఉప్పలయ్య, శ్రీశైలం, సత్యనారాయణ, చంద్రయ్య పాల్గొన్నారు.

### తప్పును నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా..

- ఎమ్మెల్యేగా అవకాశమివ్వండి..
- కడియం శ్రీహరి



కుందారంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

లింగాలఘనపురం: ముప్పై ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నడూ.. ఎక్కడా.. అవినీతి.. అక్కమాలకు పాల్పడలేదు.. ఉమ్మడి రాష్ట్రంలోనూ.. తెలంగాణలోనూ మంత్రిగా పని చేశా.. తప్పు చేయలేదు.. ఒక వేళ ఎవరైనా నిరూపిస్తే.. కుందారంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నడి రోడ్డుపై ముక్కు నేలకు రాసి.. ఓటెయ్యమని అడగను అంటూ కడియం శ్రీహరి ఉద్వేగానికి లోనై మాట్లాడారు.. వివరాల్లోకి వెళ్తే.. కుందారంలో బుధవారం బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు లొక్కుంట్ల ఆగరాజు అధ్యక్షతన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమావేశం నిర్వహించగా, కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొందరు మహిళలు మాట్లాడుతూ మా గ్రామం మండలంలోనే పెద్ద గ్రామం.. పేదలున్న పెద్ద జనాభా అభివృద్ధిలో అడుగున పడిందన్నారు. బ్రిడ్జి పనులు, రోడ్ల పనులు అసంపూర్తిగా నిలిచాయన్నారు. ప్రభుత్వ పథకాలు అందడం లేదంటూ ఆరోపించారు. ఈ క్రమంలో కడియం కలుగ జేసుకుని మైక్ అందుకుని మాట్లాడారు. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ మండలం నా పరిధిలో లేదు.. ఈ గ్రామ ప్రజలకు సేవచేసే అవకాశం కలుగ లేదు.. మీ గ్రామస్తులకు స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ఇతర మండలాల్లోని గ్రామాల్లో మీ బంధువులు, స్నేహితులుంటారు. వారిని అడగండన్నారు.. నేను ఏనాడూ పదవులిస్తానని, పథకాలిస్తానని, పనులిస్తానని ఎవరిదగ్గరా అవినీతి అక్రమాలకు పాల్పడ లేదున్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంజిత్‌రెడ్డి, పోకల శంకరయ్య బీఆర్‌ఎస్ నాయకులు చిట్ల ఉపేందర్‌రెడ్డి, బొల్లంపెల్లి నాగేందర్, వంగ నాగరాజు, దుంబాల భాస్కర్‌రెడ్డి, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, ఖలీల్, అంతగల్ల రాంచందర్, బైరు యాకన్న, అశోక్, గోపాల్‌దాస్ ఉపేందర్ పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రదర్శన..

బచ్చన్నపేట, అక్టోబర్ 4 : మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం కొత్త ఓటరు జాబితాను బీఎల్‌వోలు గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రదర్శించారు. స్థానిక తహసీల్దార్ విశాలాక్షి ఆదేశాల మేరకు.. బీఎల్‌వోలు ఆయా గ్రామాల్లో ఓటరు జాబితాను ప్రదర్శించగా ప్రజలు జాబితాను తిలకించారు. తమ పేర్లు ఉన్నాయో? లేదో? తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నందున గ్రామాల్లో ఓటరు జాబితా ఫైనల్ పబ్లికేషన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు బీఎల్‌వోలు వారివారి విధులు నిర్వర్తించాలన్నారు. ఆర్‌ఐ ఆంద్రయ్య, ఆయా గ్రామాల బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## మీల్స్ ఆన్ విల్స్ ద్వారా అన్నదానం



అన్నదానం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

దేవరుప్పుల, అక్టోబర్ 4: లయన్స్‌క్లబ్ నిర్వహణలో జనగామలోని మాతా శిశు సంక్షేమ దవఖానలో మీల్స్ ఆన్ వీల్స్ పథకంతో నిత్యాన్నదానం చేస్తుండగా, బుధవారం దేవరుప్పుల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదా నం చేశారు. దేవరుప్పుల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా రూ. 4 వేలు ఆర్థిక సాయం అందించడంతో దవాఖానలో గర్భిణులకు, బాలంతలకు 250 మందికి భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ రమేశ్, స్థానిక సూర్యాక్లబ్ అధ్యక్షుడు రవినాయక్, దేవరుప్పుల లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పట్టాభిరాంరెడ్డి, ఉప్పల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కోశాధికారి పెద ఉప్పల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎక్స్‌పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రఘునాథపల్లి అక్టోబర్ 4 : హైదారాబాద్ ఎల్‌బీనగర్‌లోని కేబీఆర్ కన్వెన్షన్‌లో ఈ నెల 6,7,8న తెలంగాణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం నిర్వహించే ఫొటో ఎక్స్‌పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి ఏ కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన బుధవారం ఆవిష్కరించారు. అనంతరం కుమార్‌గౌడ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఫొటో గ్రఫీలో వచ్చే మార్పులకు అనుగుణం ఫొటో గ్రాఫర్లు మెలకువలు పాటించి వృత్తికి వన్నె తేవాలన్నారు. ఎక్స్‌పో కార్యక్ర మంలో వివిధ రకాల కెమెరాలు, ఫొటోషూట్‌కు సంబంధించిన పరికాలను అందుబాటులో ఉంచుతారని దీనిపై ఫొటో గ్రాపర్లు అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే సతీశ్, మండలాధ్యక్షుడు ఎం సాంబ, నాయకులు ఆర్ మల్లేశ్, గండ్ర నవీన్, గందె ప్రదీప్, కే రాజు, శరత్, రాజ్‌కుమార్, రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి గురైన వ్యక్తికి న్యాయం చేయాలంటూ ధర్నా

రఘునాథపల్లి అక్టోబర్ 4 : మండలంలోని కంచనపల్లిలో మంగళవారం విద్యుదాఘాతంతో దవాఖానలో చికిత్స పొందున్న బీ కిరణ్‌కు న్యాయం చేయాలంటూ గ్రామస్తులు సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే కిరణ్ విద్యుదాఘాతానికి గురయ్యాడని ఆగ్రహిస్తూ సబ్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. విషయం తెలుసుకున్న ఎస్సై రఘుపతి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ధర్నాను విరమించాలని చెప్పడంతో.. ప్రమాదానికి కారకులైన జూనియర్ లైన్‌మెన్ వీరస్వామి, లైన్‌మెన్ సోమన్న గ్రామానికి రావాలని డిమాండ్ చేశారు. దీంతో గతంలో రఘునాథపల్లి (కంచన పల్లిలో) లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన వేణుగోపాల్ గ్రామస్తులతో మాట్లాడి బాధితుడి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. సర్పంచ్ విజయ–నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ రమ్యా రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్తులు